01ATP29F_01ATP29F.qxd 29-12-2024 PM 10:54 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 30 డిసెంబర్ 2024 పేజీలు : 04

నాపై తప్పుడు కేసులు పెట్టారు.. ఆ కేసులు తప్పని నిరూపించుకుని గడ్డం తీసుకుంటా...

- అందుకే నేను గడ్డం పెంచుతున్నది
- ఇవాల దొంగ ఏడుపులు ఏడుస్తున్న పేర్ని నాని
- వైఎస్‌జగన్‌ను రోడ్లపైకి ఎందుకు తిరగనిస్తున్నారు
- తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

వైసీపీ హయాంలో ఎన్నో తప్పుడు కేసులు పెట్టి నన్ను ఇబ్బందులకు గురి చేశారని అందుకే నేను గడ్డం పెంచుతున్నాను ఊరికే కాదు, నా తప్పులు లేవని నిరూపించుకున్న రోజు నేను గడ్డం తీసేస్తానని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. మాజీ మంత్రి పేర్ని నాని, వైసీపీ హయాంలో మా మీద ఎన్నో తప్పుడు కేసులు పెట్టించారని ఇప్పుడు దొంగ ఏడుపులు ఏడుస్తున్నాడని పేర్ని నానిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఆదివారం అనంతపురంలోని లక్ష్మినగర్‌లోగల తన స్వగృహంలో విలేకర్ల సమావేశంలో జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆడవాళ్ల గురించి నువ్వా మాట్లాడేది.. మర్చిపోయావా పేర్ని నాని అంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై జెసి ప్రభాకర్‌రెడ్డి విరుచుకు పడ్డారు. వైసీపీ హయాంలో ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు సంబంధించి తనపై నమోదైన కేసులను చూపుతూ జెసి ప్రభాకర్‌రెడ్డి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. వైసీపీ హయాంలో మామీద కేసులు పెట్టినప్పుడు మాకు ఆడవాళ్లు, కుటుంబం లేదనుకున్నావా అంటూ ఆయన పేర్ని నానిని ప్రశ్నించారు. నేను కూడా మీ ఆడవాళ్ల గురించి మాట్లాడగలను, అయినా సభ్యతతో మాట్లాడటం లేదు. విక్టోరియా ఎవరు బందరు, మచిలీపట్నంలో అడిగితే చెబుతారని ఆయన ఆరోపించారు. వైసీపీ హయాంలో నామీద, నా భార్య, కొడుకు, కోడలుపై మీరు కేసులు పెట్టడం కనపడలేదా అని ఆయన మాజీ మంత్రి పేర్ని నానిని ప్రశ్నించారు. మా తల్లి భువనేశ్వరి ఎక్కడా బయట కనపడలేదు, మీరు బయటకు వచ్చేలా

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

చేశారని ఆయన చెప్పారు. తమ నేత చంద్రబాబు వయస్సును కూడా చూడకుండా టైం కూడా ఇవ్వకుండా అర్ధరాత్రి అరెస్టు చేశారుకదా అంటూ జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడు అని ఎన్నో సార్లు నీవు అనలేదా అంటూ ఆయన మాజీ మంత్రి పేర్ని నానిని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ లీగల్‌గా పెళ్లి చేసుకున్నారు. నీ గురించి చెబితే చాలా ఉంది. నీ బ్యాటరీ సరిగా లేదు, మీ ఆడాళ్ల గురించి నేను మాట్లాడనని ఆయన వెల్లడించారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మంచోడు కాబట్టే ఉరకనే ఉన్నాడని ఆయన చెప్పారు. ఒక ఎకరా 12 సెంట్లతో ఉన్న గోడౌన్ మీదే కదా మా దగ్గర ఆధారాలన్ని ఉన్నాయని, మాజీ మంత్రి పేర్ని నానికి సవాల్ చేశారు. ఇప్పుడు మాత్రం తనను ఇబ్బందులు పెడుతున్నారని దొంగ ఏడుపులు ఏడుస్తున్నావా.. అంటూ మాజీ మంత్రి పేర్ని నానిని ప్రశ్నించారు. నన్ను 120 రోజులు వైసీపీ హయాంలో జైల్లో పెట్టారు, మా పిల్లలు ఏడవని రోజు లేదని అనవసరంగా తప్పుడు కేసులు పెట్టారని, ఆధారాలు లేకుండా నాపై కేసులు పెట్టారని జేసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. తప్పులు లేవని ప్రూవ్ చేసుకుని నిర్దోషిగా నిరూపించుకుంటానని అప్పుడు గడ్డం తీసుకుంటానని ఆయన వెల్లడించారు. ప్రస్తుత రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రపై వైసీపీ హయాంలో 302 కేసులు పెట్టారు. అతనోమంచి వ్యక్తి ఏం పాపం చేశాడు.. మరో నేత అచ్చన్నాయుడుపై కూడా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని జెసి నిలదీశారు. సిఎంగారు.. ఇలాంటి వారిని వదిలి పెట్ట వద్దండంటూ మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబునాయుడు దేవుడు కాబట్టే మీరు ఇవాల బయటకి వస్తున్నారని ఆయన వెల్లడించారు. అసలుమాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని బయటకు ఎందుకు రానిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొన్ని రోజులు టూర్‌కి వెళ్తే వైసీపీ హయాంలో ఇబ్బందులకు గురైన టిడిపి కార్యకర్తలు తమ తడాఖా ఏమిటో చూపిస్తారని ఆయన వెల్లడించారు. మాజీ మంత్రి పేర్ని నానికి సంస్కారం లేదని, ఇంటికొచ్చి అడిగితే దిక్కులేదని, ఇంకోసారి మీడియా ముందుకు వచ్చి మాట్లాడితే వీపు విమానం మోత మోగిస్తానని జెసి ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు.

వార్త న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన టిడిపి, వైసీపీ నేతలు

- పాల్గొన్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు - నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన నేతలు

వార్త దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న టీడీపీ జిల్లా నేతలు , వార్త దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న వైసీపీ జిల్లా నేతలు

అనంతపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

వార్త జాతీయ దినపత్రిక 2025 సంవత్సరానికి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం టిడిపి, వైసీపీ నేతలు వేరువేరుగా ఆవిష్కరించారు. ప్రజా సమస్యల కోసం వార్త దినపత్రిక చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అభినందించారు. కొత్త సంవత్సరం 2025 సరికొత్త ఆశలతో వస్తోందని, నూతన సంవత్సరంలో ఉమ్మడి జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ టిడిపి, వైసీపీ నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి నూతన స్వగృహంలో వార్త జాతీయ దినపత్రిక న్యూఇయర్ క్యాలెండర్‌ను మాజీ మంత్రి పరిటాల సునీత, మాజీమంత్రి పల్లెరఘునాథరెడ్డి, ఎమ్మెల్యేలు బండారు శ్రావణిశ్రీ, పల్లె సింధూర రెడ్డి, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లు ఆవిష్కరించారు.

వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించి జిల్లా ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలను తెలియజేశారు. కొత్త సంవత్సరంలో జిల్లా ప్రగతి బాటలో పయనిస్తుం దని ప్రజలు, ఉద్యోగులు సంతోషంగా ఉండాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో అనంతపురం రూరల్ మాజీ జడ్పిటిసి వేణుగోపాల్, పాపంపేట టిడిపి నాయకుడు రామాంజినేయులు తదితరులు ఉన్నారు.

వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వైసీపీ నేతలు : వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్వగృహంలో ఆదివారం సాయంత్రం వార్త జాతీయ దిన పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వైసీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేతులు మీదుగా వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అనంతపురం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సాకే చంద్ర, వక్ఫ్‌బోర్డ్ మాజీ జిల్లా అధ్యక్షులు రుజ్వాన్, కార్పోరేటర్‌రహంతుల్లా, వైసీపీ నేతలు ఓబులేసు, ఆలమూరు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల కోసం వార్త దినపత్రిక పాత్రికేయ బృందం ఎంతో కృషి చేస్తోందని, రైతులు ఇతర వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను పత్రిక వెలుగెత్తి చాటాలన్నారు. కొత్త ఆశలతో అడుగుపెడుతున్న 2025 సంవత్సరంలో జిల్లాప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి జిల్లా ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన సంవత్సర వేడుకలకు కళ్లెం

- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు - జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ప్రతి ఏటా యువతరం ఎంతో హుషారుగా అడ్డు అదుపు లేకుండా జరుపుకునే నూతన సంవత్సర వేడుకలకు జిల్లా పోలీసు యంత్రాంగం కళ్లెం వేసింది. ముఖ్యంగా ఆకతాయిలు మద్యం మత్తులో వాహనాలను హోరెత్తిస్తూ పలు అవాంఛనీయ సంఘటనలకు కారణమవుతున్న విషయం విధితమే. ఈ మేరకు ఆదివారం జిల్లా ఎస్పీ వి. రత్న ఓ ప్రకటన విడుదల చేస్తూ నిబంధనలు తెలియజేశారు. జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు ఆరోగ్య కరమైన వాతావరణం లో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. 30పోలీస్ ఆక్ట్ అమలు లో ఉన్నందున ప్రజలందరూ పోలీస్ నిబంధనలు పాటించాలని మరియు ప్రజల ందరూ కూడా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో , రోడ్లపై ఎటువంటి వేడుకలకు అనుమతి లేదన్నారు. రాత్రి 10 గం. తరువాత పోలీసులు వాహనల తనిఖి చేపట్టున్నదున ఆత్యవసరమైతేనే బయటకు

జిల్లా ఎస్పీ వి.రత్న

రావాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో ముఖ్యమైన జంక్షన్‌లు అదే విధంగా ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్‌లు వేయడం జరుగుతుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలలో భాగంగా డిసెంబర్ 31 రాత్రి యువకులు మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అదే విదంగా కొంత మంది మద్యం మత్తులో గ్రూప్ లుగా ఏర్పడి గొడవలు జరిగి శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వాటిని దృష్టిలో ఉంచుకొని నూతన సంవత్సర వేడుకలలో ప్రజలు పాటించవలసిన నియమ నిబందనలను జిల్లా ఎస్పీ వెల్లడించారు. 2025 కొత్త సంవత్సరాన్ని ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. మద్యం దుకాణాలు మరియు రెస్టారెంట్లు నిర్ణీత సమయంలో మూసివేయాలని, బైక్ రేసులు, రాష్ డ్రైవింగ్ ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్స్ తీసివేసి అధిక శబ్దాలతో వాహనాలు నడపడం వలన ప్రజా జీవనానికి భంగం కలిగే అవకాశం ఉన్నందున వాటిని నిషేధించడం జరిగిందన్నారు. వీటిని అతిక్రమించిన యెడల పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ప్రజలందరూ తమ తమ ఇళ్లలోనే వారి కుటుంబ సభ్యులతో వేడుకలు చేసుకోవాలనీ, తల్లిదండ్రులు కూడా వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.నూతన సంవత్సర వేడుకల ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

ప్రత్యేక డ్రైవ్‌తో సహకార సంఘాల సభ్యుల ఈకెవైసిని చేపట్టాలి

- జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

ప్రాథమిక సహకార సంఘం సభ్యుల ఈకెవైసి ప్రత్యేక డ్రైవ్ ద్వారా చేపట్టాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ పేర్కొన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకమైన పిఏసిఎస్ యొక్క కంప్యూటరైజేషన్‌లో భాగంగా రికార్డుల్లో ఈకెవైసి వివరాలను నవీకరించడానికి మిషన్ మోడ్ డ్రైవ్ చేపట్టడం జరుగుతోందన్నారు. కంప్యూటరైజేషన్ లో భాగంగా సహకార సంఘాల సభ్యులందరూ ఈకెవైసిని చేయించుకునేలా చూడాల్సిందిగా సహకార సంఘముల కమీషనర్ నుండి ఉత్తర్వులు రావడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని సహకార సంఘాల సభ్యులందరూ సంబంధిత సచివాలయాల్లో వారి యొక్క ఈకెవైసి పూర్తి చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలకు సంఘ సభ్యులకు ఎటువంటి ఇబ్బందు

జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

లు రాకూడదనే ఉద్దేశ్యంతో సభ్యులంతా ఈకెవైసి చేయించుకోవాలన్నారు. వీలైనంత త్వరగా ఈకెవైసి పూర్తి చేసుకోవాలని, సహకార సంఘాల సభ్యుల ఈకెవైసి ప్రక్రియను పూర్తి చేయడంపై దృష్టి సారించాలని, క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియను నిశితంగా పరిశీలించాలని, పర్యవేక్షించాలని జిల్లా కో ఆపరేటీవ్ అధికారి అరుణకుమారిని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో గ్రామ సచివాలయం సిబ్బంది సంఘ సభ్యులు యొక్క ఈకెవైసి సేకరించడం జరుగుతుందని సభ్యులు గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం సిబ్బందికి అవసరమైన ఓటిపి, వేలిముద్రలు వేసి ఈకెవైసి పూర్తి చేసేందుకు సహకరించాలని సూచించారు. సభ్యులు ఈకెవైసి లేకుండా ఎటువంటి లావాదేవీలు చేయలేరని, జనవరి 1వతేదీ తరువాత రుణాలతో సహా అన్ని పిఏసిఎస్ సేవలు ఆన్‌లైన్‌లో వుంటాయని, ఈ విషయాన్ని గమనించి సభ్యులంతా ఈకెవైసి చేయించుకునేందుకు ముందు కావాలని ఆయన తెలియచేశారు.

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఇంటికి వెళ్లిన టిడిపి ఎమ్మెల్యేలు

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఇంటికి వచ్చిన టిడిపి ఎమ్మెల్యేలు ఇతర నేతలు

బాబు, పసుపులశ్రీరామిరెడ్డి, పొదరాళ్ల రవీంద్ర తదితరులు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి నూతన ఇంటికి వచ్చిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీతకు, ఎమ్మెల్యే బండారు శ్రావణి తదితర నేతలకు బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ పల్లె క్రిష్ణకిషోర్ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సాదరంగా ఆహ్వానించారు.

అనంతపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం శివారులోని ఆలమూరు రోడ్డులో పివికెకె ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో నిర్మించిన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఇంటికి ఆదివారం మాజీ మంత్రి, రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీత, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ వెళ్లి కొత్త ఇంటిని పరిశీలించారు. ఇల్లు నిర్మాణం అద్భుతంగా ఉందని అన్ని వసతులతో చక్కగా ఇంటిని కట్టారని టిడిపి జిల్లా నేతలు ప్రత్యేకంగా పల్లె కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రిపల్లె రఘునాథరెడ్డిని మాజీ మంత్రి పరిటాల సునీత, ఎమ్మెల్యే బండారు శ్రావణి, టిడిపి నేత పరిటాల శ్రీరామ్ ప్రత్యేకంగా శాలువా కప్పి సత్కరించారు. మాజీ మంత్రి సునీత వెంట అనంతపురం రూరల్ మాజీ జడ్పిటిసి వేణుగోపాల్, పాపంపేట టిడిపి నాయకులు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి వెంట శింగనమల నాయకులు జిసి

జీవిత సంఘర్షణలని ఆవిష్కరించిన సాహిత్యం

- రాయలసీమ కథల్లో బహుజన జీవితం కనిపిస్తోంది - జీవిత సంఘర్షణను ఆవిష్కరించిన సాహిత్యం
- కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీత రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి

రాయలసీమ సాహిత్యం బహుజన జీవితం అనే అంశంపై నిర్వహించిన లిటరరీ ఫోరం కార్యక్రమ దృశ్యాలు

అనంతపురం, డిసెంబర్ 29, (ప్రభాతవార్త బ్యూరో)

రాయలసీమ ప్రాంతం నుండి వెలువడిన సాహిత్యం జీవన సంఘర్షణలను ఆవిష్కరించింది. రాయలసీమ ప్రాంతం నుండి వెలువడిన కథల్లోనూ, నవలల్లోనూ బహుజన జీవితం .కనిపిస్తుందని కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి కొనియాడారు. సాహిత్య అకాడమీ, విమలా శాంతి సాంస్కృతిక సేవ సంస్థ సంయుక్త నిర్వహణలో స్థానిక ఎన్జీవో హోంలో ఉదయం 10 గంటలకు రాయలసీమ సాహిత్యం బహుజన జీవితం అనే అంశంపై నిర్వహించిన లిటరరీ ఫోరం కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి ప్రసంగిస్తూ రాయలసీమ నుండి బహుజన జీవితం ఇంకా రావాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. అలాగే కేంద్ర సాహిత్య అకాడమీ సాహిత్య ప్రచారం కోసం నిర్వహించే కార్యక్రమాల గురించి కూలంకుషంగా చర్చించారు. ప్రముఖకవి డాక్టర్ శాంతి నారాయణ ప్రసంగిస్తూసాహిత్య అకాడమీ చేపడుతున్న సాహిత్య కార్యక్రమాలు ఎంతో విలువైనవని, కవులు రచయితలు సాహిత్య సంస్థలు ముందుకు వచ్చి అనేక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. లిటరరీ ఫోరం కార్యక్రమంలో భాగంగా రాయలసీమ నవల బహుజన జీవితం అనే అంశంపై డాక్టర్ పొదిలి నాగరాజు ప్రసంగిస్తూ రాయలసీమ నుండి వెలువడిన అనేక నవలను నవలలోని బహుజన జీవితాలను గొప్పగా ఆవిష్కరించారు. అనేక నవలలలో బహుజనులు ఏకం కావాలని రాజకీయంగా ఎదగాలని కోరుకుంటాయన్నారు. రాయలసీమ కథ బహుజన జీవితం అనే అంశంపై డాక్టర్ భావికాటి రాఘవేంద్ర ప్రసంగిస్తూ రాయలసీమ ప్రాంతం నుండి వెలువడిన కరువు ,ఫ్యాక్షన్, వ్యవసాయ, కథలలో ప్రతిబింబించిన బహుజన జీవితాన్ని ఆవిష్కరిస్తూ, బహుజన జీవితాల గురించి ఇంకా సాహిత్యం రావాలని కోరారు. రాయలసీమ సాహిత్య విమర్శ బహుజన జీవితం అనే అంశంపై డాక్టర్ అంకె శ్రీనివాస్ ప్రసంగిస్తూ, రాయలసీమ సాహిత్యంలో బహుజన జీవితాన్ని విమర్శ చేసిన మొదటి తరం విమర్శకుల నుండి కట్టమంచి రామలింగారెడ్డి, రాచమల్లు రామచంద్రారెడ్డి, ఆర్ఎస్ సుదర్శనం, వల్లంపాటి వెంకటసుబ్బయ్య, రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి వరకు విమర్శలో బహుజనల జీవితం ఎలా ప్రతిబింబించిందో తెలియజేశారు. రాయలసీమ కవిత్వం బహుజన జీవితం అనే అంశంపై కొత్తపల్లి సురేష్ ప్రసంగిస్తూ, కులవృత్తులు ధ్వంసం అయిపోతున్న విధానాన్ని, వలసలు మొదలైన అంశాల వల్ల బహుజనుల జీవితం ఎలాంటి ఇబ్బందులు గురవుతుందో చక్కగా ప్రసంగించారు.కార్యక్రమంలో ఆచార్య వంకి రెడ్డి రెడ్డప్ప రెడ్డి, ఎస్ ఎం భాష, గోవిందరాజులు, వన్నప్ప, డాక్టర్ నానీల నాగేంద్ర, తూముచెర్ల రాజారామ్, గోసాల నారాయణస్వామి, డాక్టర్ నాగేశ్వర చారి, అంకే మదన్మోహన్, డాక్టర్ యోగేశ్వర నాయుడు, పోతుల రాధాకృష్ణ, ఓబుల పతి, చేగువేరా హరి, డాక్టర్ జూటూరు షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోండి

- పోలీసు నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు
- మీడియా సమావేశంలో డిఎస్పీ శివన్నారాయణస్వామి

కదిరి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని, పోలీసు నిబంధనలను అతిక్రమిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని కదిరి డిఎస్పీ శివన్నారాయణస్వామి హెచ్చరించారు. ఆదివారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పట్టణ సిఐ డివి నారాయణరెడ్డితో కలిసి డిఎస్పీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డిసెంబర్ 31 రాత్రి యువకులు మద్యం సేవించి డ్రంక్ అండ్‌డ్రైవింగ్ చేసి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని, అదే విధంగా కొంత మంది మద్యం మత్తులో గ్రూపులుగా ఏర్పడి, గొడవలు జరిగి, శాంతి బద్రతలకు సమస్యలు తలెత్తకుండా వాటిని దృష్టిలో పెట్టుకుని నూతన సంవత్సరం వేడుకలను జరుపుకోవాలన్నారు. పోలీసు నిబంధనలను ప్రజలు తూచా తప్పకుండా పాటించాలని జిల్లా ఎస్పీ వెల్లడించారని 2025 సంవత్సరం ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై ఎటువంటి వేడుకలకు అనుమతి లేదని రాత్రి 10 గంటల తర్వాత రహదారులపైకి రాకూడదన్నారు. సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ముఖ్యమైన జంక్షన్లు, కూడలిలో పోలీస్‌పికెట్లు ఏర్పాటు చేశామన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ

బహిరంగ మద్య పానం.. త్రిబుల్ రైడింగ్ పూర్తిగా నిషేదం :

డిసెంబర్ 31 రాత్రి వాహనాల తనిఖీలు ఉంటాయని, కావున రాష్‌డ్రైవింగ్, బైక్ రేస్‌లు, ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసి శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వాహనాలు నడిపితే అటువంటి వారిపై చర్యలు తప్పవన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలకు వివిధ శాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు డిఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.

అయ్యప్పస్వామి మాలదారులకు అన్నదాన కార్యక్రమం

అయ్యప్ప మాల దార భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

కుందుర్పి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలో అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రతిరోజు నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం అయ్యప్పస్వామి మాల వేసుకున్న అయ్యప్ప స్వాములకు కుందుర్పి దుబ్బెల్లప్ప టీచర్

దాతల సహాయంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్న దృశ్యం

మల్లికార్జున దాన ప్రభుగా నిలిచి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అంతేకాక అయ్యప్పస్వామి దేవాలయం నిర్మించుటకు దాతగా 51 సిమెంట్ పాకెట్లు దాతగా ఇచ్చారు. అదే విధంగా అప్పిలేపల్లి గ్రామ నివాసి ఎర్రగుంటప్ప కుమారుడు మారుతి 50వేలు రూపాయలు అయ్యప్ప దేవాలయం నిర్మించుటకు దాతగా ఇచ్చారు. అదే విధంగా అయ్యప్ప దేవాలయం నిర్మించుటకు పనులు మొదలు పెట్టారు. అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వామి దేవాలయంను నిర్మించుటకు దాతలుగా ముందుకు రావాలని మాలధారణ ధరించిన అయ్యప్పస్వాములు కోరుతున్నారు.

ఘనంగా ఆంజనేయ స్వామి కార్తీకోత్సవం

బ్రహ్మసముద్రం డిసెంబర్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని చేలిమేపల్లి గ్రామము నందు శ్రీ ఆంజనేయ స్వామి కార్తీక మహోత్సవాన్ని కన్నుల పండుగగానిర్వ హించడం జరిగింది ఆంజనేయస్వామి దేవాలయాన్ని వివిధ రకాల పూలతో అలంకరించి స్వామివారికి విశేష పూలతో పూజలు నిర్వహించారు భక్తులు చుట్టూ ప్రక్కలగ్రామాల నుండి వందలాదిగా వచ్చి స్వామివారిని దర్శించుకుని స్వామివారికి పాత్రులు అయ్యారు శనివారం రాత్రి అర్ధరాత్రి దాటిన తర్వాత స్వామివారిని పల్లకిలో గ్రామంలోని పురవీధుల గుండా మేళతాళాలతో ఊరేగించారు అనంతరం స్వామివారికి ధూప దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించిభక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరంభక్తాదులకు అన్నదానం నిర్వహించారు.

ఐదు మంది పేకాట రాయుల్లు అరెస్ట్ 3720 స్వాధీనం

బ్రహ్మసముద్రం డిసెంబర్ 29 ప్రభాతవార్త

అరెస్టు చూపుతున్న ఎస్ఐ నరేంద్ర కుమార్

మండలంలోని బొమ్మగానిపల్లి వంక తండాలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐనరేంద్ర కుమార్ సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై రైడ్ చేయగా పేకాట ఆడుతున్న ఐదు మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 3720 రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు.

గోరంట్ల మండల బిజెపి అధ్యక్షులుగా బోయ లక్ష్మీనారాయణ

- బాధ్యతలు అప్పగించి అభినందించిన బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్

నూతన అధ్యక్షున్ని అభినందిస్తున్న జిల్లా అధ్యక్షులు

గోరంట్ల, డిసెంబర్ 29 ప్రభాతవార్త

నూతన అధ్యక్షునిగా ఎన్నికైన లక్ష్మీనారాయణ

గోరంట్ల మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షునిగా బోయ లక్ష్మీనారాయణ నియమించబడ్డారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ నూతనంగా మండల అధ్యక్షునిగా ఎంపిక కాబడిన బోయ లక్ష్మీనారాయణకు బాధ్యతలు అప్పగిస్తూ అభినందించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు మండల బిజెపి అధ్యక్షునిగా కొనసాగిన ఈశ్వర్‌రెడ్డి, నియోజకవర్గం కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, వడల చంద్రశేఖర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూల గంగాధర్, జెకె జగన్మోహన్, వెంకటాచలం, తదితరులు నూతన అధ్యక్షునిగా ఎంపికైన లక్ష్మీనారాయణను అభినదించారు.

శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

రాయదుర్గం, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

చలి తీవ్రత ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలోనే చలికి ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి దుప్పట్లు అందించారు. అనంతరం సంస్థ సభ్యులు మాట్లాడుతూ కొద్దిరోజులుగా పట్టణంలోనే చలికి ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి ఈ రోజు దుప్పట్లు అందజేయడం జరిగిందన్నారు. ఈ మహోన్నతమైన కార్యక్రమానికి మాకు సహకరించిన ప్రతిఒక్కరికీ హృదయపూరన్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు రాయదుర్గం అనూష, గొల్లపల్లి నాగరాజు, చరణ్, అంజి, ముబాషీర్, జ్ఞానేష్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కలకలం

-పక్కా సమాచారంతో రంగంలోకి ఎక్సైజ్‌శాఖ

-పట్టుబడ్డ వ్యక్తులు డాబా నిర్వాహకులు

-మండలంలో గంజాయి వ్యాపారంపై ప్రజల ఆందోళన

స్వాధీనం చేసుకున్న గంజాయి బస్తాతో పోలీసు అధికారులు

పట్టుబడిన గంజాయి ప్యాకెట్లు

చిలమత్తూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త

ఓ డాబాలో గంజాయి విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు అనంతపురం జిల్లా అసిస్టెంట్ కమీషనర్ జి.మునిస్వామి ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్ పర్యవేక్షణలో హిందూపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ ఎన్.లక్ష్మీదుర్గయ్య సిబ్బందితో కలిసి ఆదివారం చిలమత్తూరు మండలం బూదిలిశెట్టిపల్లి గ్రామ సమీపంలో హైదరాబాద్ నుండి బెంగుళూరు వెళ్లు ప్రధాన రహదారిలోని రాజస్థాని మహాదేవరాకి డాబాపై దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో డాబానిర్వహిస్తున్న మంగల్‌రామ్, ఇంద్రాజిత్, ధనరాయ్ లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 410 గ్రాముల గంజాయి ప్యాకెట్లతో పాటు 8.9 కిలోల ఒపియంపాపి హస్క్ (గసగసాలు)ను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ అలీబెగ్, విఆర్‌ఒలు రామాంజినప్ప, అశ్వర్థనారాయణ, ఎస్ఐలు పృథ్వీ, ఫరూక్, హెడ్‌కానిస్టేబుళ్లు వెంకటసుబ్బయ్య, రామచంద్ర, కానిస్టేబుళ్లు వెంకటనారాయణ, చరణ్, సుధాకర్‌రెడ్డి, రంగధామా, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి రైల్వే డీజిల్‌షెడ్ ఉద్యోగులకు జిఎం అవార్డులు

గుత్తి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

మల్లికార్జున

మనోజ్‌కుమార్

గుత్తి రైల్వే డీజిల్‌షెడ్డులో విధులు నిర్వహిస్తున్న ఇరువురు ఉద్యోగులు ప్రతిష్టాత్మకమైన జనరల్ మేనేజర్ అవార్డులకు ఎంపికయ్యారు. షెడ్‌లోని ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న మల్లికార్జున ప్రమాదవశాత్తు రెండు కాళ్లు కోల్పోయినప్పటికి ఆయన విధి నిర్వహణలో చూపిన ప్రతిభకు జిఎం అవార్డుకు ఎంపికయ్యాడు. అదేవిధంగా సీనియర్ సెక్షన్ ఇంజనీర్ మనోజ్‌కుమార్ విధి నిర్వహణలో ప్రతిభ కారణంగా జిఎం అవార్డుకు ఎంపియ్యారు. వీరికి జనవరి 3న ప్రతిభా పురస్కారాలు అందచేస్తారు. వీరిని తోటి ఉద్యోగులు అభినందించారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

దొడ్డప్పను సన్మానిస్తున్న దృశ్యం

గుంతకల్లు, డిసెంబర్ 29 ప్రభాతవార్త

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని శ్రీపోలేరమ్మదేవి ఆలయం కమిటీ అధ్యక్షులు దొడ్డప్ప ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒన్‌టౌన్ సిఐ బి.మనోహర్, మోటర్‌వాహనాల తనిఖీ అధికారి రాజాబాబు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ అంగవైకల్యం మనిషికే కాని మనసుకు కాదని దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. దివ్యాంగులపై వివక్షత చూపితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పాల్గొన్న దివ్యాంగులకు ప్లేట్లు, గ్లాసులతో పాటు ఒక్కొక్కరికి వంద రూపాయలు అందచేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డప్పకు అభినందనలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఒన్‌టౌన్, రూరల్, కసాపురం పోలీసుస్టేషన్ల ఎస్ఐలు, కొండయ్య, రాఘవేంద్రప్ప, వెంకటస్వామి, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్, సమాజసేవకులు చిట్టిబాబు, మల్లికార్జున, షెక్షావలి, మిమిక్రీ కళాకారులు లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్

స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న పోలీసులు

కంబదూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త

కంబదూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు రోజులపాటు దాడులు జరగగా కుందుర్పి మండలం మలయనూరు గ్రామంలో నీతి హరీష్ అనే వ్యక్తి కర్ణాటక మద్యం తరలిస్తుండగా 192 కర్ణాటక మద్యం పాకెట్లు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సునీల్‌కుమార్ ఆదివారం తెలిపారు. అదే విధంగా కంబదూరులో శివ అనే వ్యక్తి వద్ద నుంచి 20 కర్ణాటక మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు మీడియాకు వెల్లడించారు. ఈ దాడుల్లో డిటిఎఫ్ ఇన్స్‌పెక్టర్ జయనాథ్‌రెడ్డి, ఎక్సైజ్ రాజేంద్రప్రసాద్, స్టేషన్ ఎస్సై శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏకశిల హనుమాన్‌కు రూఫ్‌టాప్ దాత తిప్పేస్వామికి సన్మానం

హిందూపురం డిసెంబర్ 29 ప్రభాతవార్త

సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

హిందూపురం ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన దండు రోడ్డు లోని ఏకశిలా భారీ హనుమాన్ విగ్రహానికి నూతనంగా రూఫ్ టాప్ ఏర్పాటు చేశారు. దాత గౌనిపల్లి తిప్పేస్వామి సొంతంగా రూ. 9 లక్షలతో దీనిని ఏర్పాటు చేయడం విశేషం. ఈ సందర్భంగా స్థానిక హనుమాన్ ఆలయంలో దాత తిప్పేస్వామిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఏడాది ఫిబ్రవరి 14న ఏకశిలా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట జరిగిన విషయం తెలిసిందే. విగ్రహం ఎత్తు 37 అడుగులతో ఓపెన్ టాప్ గా ఉండడంతో ఇక్కడికి వచ్చే భక్తులు ఎండకు, వర్షానికి కూడా ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ఆలయ కమిటీ విజ్ఞప్తి మేరకు తిప్పేస్వామి ఈ వసతిని కల్పించడంపై హర్షం వ్యక్తం అవుతుంది. సన్మాన కార్యక్రమంలో ఆలయ కమిటీ, అధ్యక్ష కార్యదర్శులు నారాయణస్వామి, చౌడేష్, ప్రభాకర్, వెంకటేశప్ప, వెంకటేష్, నాగేంద్ర తో పాటు ముదిరెడ్డిపల్లికి చెందిన మంచాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయకమిటీ చైర్మన్‌గా చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్ ఎంపిక

ధర్మవరం రూరల్ డిసెంబర్ 29 ప్రభాతవార్త

స్వామివారిని దర్శించుకున్న నూతన చైర్మన్ చెన్నం శెట్టి దంపతులు

పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ అడ్ హక్ కమిటీ చైర్మన్ గా పట్టణానికి చెందిన చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్ ను ఎంపిక చేసినట్లు ఆలయ ఈవో వెంకటే శులు ఓ ప్రకటనలో తెలిపారు. చైర్మన్ గా ఎంపిక అనంతరం ఆలయంలోని శ్రీవారిని కోనేరాచార్యులు చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్ దంపతులకు ఆలయ ఈవో వెంకటేష్ ఆధ్వర్యంలో వారికి ప్రత్యేక పూజలు అందించారు. అనంతరం జగదీష్ మాట్లాడుతూ జనవరి 10 న జరిగే వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను వైభవంగా ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటానని శ్రీవారి ఆలయప్రాంగణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చైర్మన్ గా నా కర్తవ్యం నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేశులు, అర్చకులు కోనేరాచార్యులు, మకరందం బాబు, భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా కంటెంట్ క్రియేటివ్ అవార్డు అందుకున్న మండలవాసి

శెట్టూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త

అవార్డును అందుకుంటున్న శ్రీధర్

శెట్టూరు మండలం లక్ష్మంపల్లి నివాసి శ్రీధర్ ఉన్నత చదువులు చదివి తన బుర్రకు పదును పెట్టి యూటూబ్‌లో చిన్న చిన్న సమాజానికి ఉపయోగపడే లఘు చిత్రాలను చిత్రీకరిస్తూ, 24 వేల మందికి పైగా యూట్యూబ్ ద్వారా ఎంతో మందికి ఉచితంగా విద్యను అందించినందుకుగాను ఎడ్యుకేషన్ కంటెంట్‌లో భాగంగా అనంతపురం కంటెంట్ క్రియేట్ అవార్డును 2024 సంవత్సరానికిగాను తీసుకోవడం జరిగింది. నేడు జిల్లా స్థాయిలో అవార్డు అందుకుంటున్న శెట్టూరు మండలం లక్ష్మంపల్లి వాసి రగామ పంచాయితీ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇలాంటి లఘుచిత్రాలలో ఎన్నో ఎన్నెన్నో సమాజానికి ఉ పయోగపడే విధంగా చిత్రీకరించి ఇలాంటి బహుమతులు ఎన్నో ఎన్నెన్నో అందుకోవాలని మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలియజేశారు.

పౌర హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలి -ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప

గుడిబండ డిసెంబర్ 29 ప్రభాతవార్త:

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అలాగే మహిళల పట్ల గౌరవభావం కలిగిఉండాలని, బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని, కులవివక్షత రూపుమాపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రశేఖర్, కానిస్టేబుల్ వెంకటేష్, హోం గార్డ్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర ఉమెన్ సీనియర్ క్రికెట్ జట్టుకు ఫిట్‌నెస్ ట్రైనర్‌గా కంబదూరు మండల వాసి

ఫిట్‌నెస్ ట్రైనర్‌గా కంబదూరు మండల వాసి బి.బొమ్మన్న

కంబదూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త

బిసిసిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 23 అంతర్ రాష్ట్ర వన్డే క్రికెట్ టోర్నీలో ప్రాతినిధ్యం వహిస్తున్న అండర్ 23 సీనియర్ ఆంధ్ర ఉమెన్ క్రికెట్ జట్టుకు ఫిట్‌నెస్ ట్రైనర్‌గా కంబదూరు మండల వాసి బి.బొమ్మన్న ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్డిటి సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ ప్రోత్సాహం వల్లే ఈ స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇండియా క్రికెట్ సతీష్‌రెడ్డితోపాటు ఐపిఎల్‌లో పలువురు క్రికెటర్లకు ఫిట్‌నెస్ ట్రైనర్‌గా పని చేసినట్లు ఆయన తెలియజేశారు. ఫిట్‌నెస్ ట్రైనర్‌గా బొమ్మన్న ఎంపిక కావడంతో కంబదూరు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ఎడిసిఎ సెక్రెటరీ, వి.భీమలింగారెడ్డి అభినందనలు తెలిపారు. జనవరి 4 నుంచి 12వ తేది వరకు రాజ్‌కోట్‌లో మహిళ క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నారు.

సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

సీనియర్ నాయకుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు.

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని గూబనపల్లి గ్రామానికి చెందిన దొనప్ప టిడిపి సీనియర్ నాయకులు దొనప్పను కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆయన స్వగృహం వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్యం జాగ్రత్త గా చూసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఇచ్చిన పలు వినతులు స్వీకరించి అక్కడున్న వారిని ఆప్యాయంగా పలకరించారు.

ఒకరోజు ముందే ఫింఛన్ల పంపిణీ కార్యక్రమం

రాయదుర్గం, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

వృద్ధాప్య, వితంతు, వికలాంగుల ఫింఛన్లను ఒకరోజు ముందే పంపిణీ చేస్తున్నట్లు మున్సిపాల్ కమీషనర్ దివాకర్ రెడ్డి ఆదివారం తెలియజేశారు. నూతన సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంలో 31వ తేదీ మంగళవారం ఉదయం నుండి సచివాలయం అధికారులు ఫింఛన్లు అందజేస్తామని తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి సహకరించండి

-షాప్ ఛైర్మెన్ రవినాయుడును కోరిన జూడో కోచ్ సాకే పురుషోత్తం

షాప్ ఛైర్మెన్ రవినాయుడుతో ఎన్ఐఎస్ జూడో కోచ్ సాకే పురుషోత్తం

ఉరవకొండ, డిసెంబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి సహకరించాలని షాప్ ఛైర్మెన్ రవినాయుడును ఎన్ఐఎస్ జూడో కోచ్ సాకే పురుషోత్తం కోరారు. ఆదివారం గుంటూరులో ఆయన్ను కలిసి ఈ మేరకు విన్నవించారు ఎన్ఐఎస్ కోర్సు చేసినటువంటి వారికి కోచ్ పోస్టులు మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గానికి ఒక ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసి క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు.

ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్ డేలో పాల్గొన్న ఎస్సై

అగళి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై వీరేష్

మండల పరిధిలోని ఇరిగేపల్లి ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్‌డేను ఏర్పాటు చేయడం జరిగింది. సదరు సమావేశంలో ఎస్సై వీరేష్ మాట్లాడుతూ.. రోడ్డు సేఫ్టీ గురించి, రెండు గ్లాసుల పద్ధతి గురించి సైబర్ క్రైమ్ గురించి అసాంఘీక కార్యకలాపాల గురించి ఆత్మహత్యల గురించి తదితర విషయాలను ప్రజలకు లోతుగా అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు లక్ష్మమ్మ, లింగరాజు, మాజీ ఎంపిటిసి మల్లేష్, హరీష్, మంజునాథ్, ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

అగళి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై

లైసెన్స్ లేకుండా అక్రమంగా తిరిగే వాహనాల తోపాటు డ్రైవింగ్ లైసెన్స్, పర్మిట్ తదితర విషయాల గురించి వాహనాలను తనిఖీ చేస్తూ ఎస్సై వీరేష్ వాహన దారులకు అవగాహన కల్పించారు. ఇన్సురెన్స్ ఉండి ప్రమాదాలు జరిగితే కుటుంబానికి ఆర్థిక సాయం అందుతుందని తప్పకుండా వాహనాలకు ఇన్సురెన్స్ చేయించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బషీర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణదుర్గంలో డ్రైనేజీ పనులు వేగవంతం

కళ్యాణదుర్గం, డిసెంబర్ 29 ప్రభాతవార్త

పట్టణంలోని టీ సర్కిల్ కూడలిలో డ్రైనేజీ పనులు చేస్తున్న దృశ్యం

మున్సిపాలిటీ పరిధిలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరించడంలో భాగంగా ఆదివారం పట్టణంలోని ప్రధాన కూడలి టి సర్కిల్లో డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఇటీవల ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో అధికారులు పట్టణంలో సర్వే చేసి డ్రైనేజీ ద్వారా వచ్చే మురికి నీటిని ప్రధాన కాలువకు అనుసంధానం చేసే విధంగా టీ సర్కిల్ గాంధీ సర్కిల్ మధ్య పాత బస్టాండ్ వద్ద డ్రైనేజీ సంప్ నిర్మించారు. పట్టణంలోని మేడా వీధి గాజుల వీధి గరీబ్ నగర్ల నుండి వచ్చే మురికి నీటిని సంపుకు తరలించి అక్కడ నుండి ప్రధాన మురికి కాలువకు అనుసంధానంగా డ్రైనేజీకాలువల నిర్మాణంలోభాగంగా పనులు ప్రారంభించారు. కళ్యాణదుర్గం పట్టణంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురికి నీరంతా ప్రధాన రహదారులపైనే కాలువల్లా ప్రవహిస్తూ ఉంటే ప్రజలు పాదచారులు వాహన చోదకులు తీవ్ర అసౌకర్యానికి గురి అయ్యేవారు. ఈ పరిస్థితిని గమనించిన స్థానికఎమ్మెల్యే సురేంద్రబాబు పేరుమోసినకాంట్రాక్టర్ కావడంతో ఈసమస్యకు పరిష్కారం చూపేందుకు నడుంబిగించారు. ఆర్‌అండ్‌బి మున్సిపల్ అధికారులతో కలసి పట్టణ వీధులన్నీ సర్వే చేసి డ్రైనేజీ నిర్మాణానికి ఒక రూపకల్పన చేసినట్లు తెలుస్తోంది. డ్రైనేజీ పనులు పూర్తయితే కళ్యాణ్ దుర్గం పట్టణంలో రహదారులు కూడా పరిశుభ్రంగా ఉండటంతో పాటు ట్రాఫిక్ కూడా సజావుగా సాగుతుందని ప్రజలు భావిస్తున్నారు.

విద్యాశాఖ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా శ్యామ్‌కుమార్

- ప్రధాన కార్యదర్శిగా లోకేశ్వర్‌రెడ్డి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

నగరంలోని ఉపాధ్యాయ భవనంలో ఆదివారం పాఠశాల విద్యాశాఖ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. సమావేశంలో ఉమ్మడి జిల్లా నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి, రాష్ట్ర నాయకులు సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులుగా బండారి శ్యామ్‌కుమార్, అసోషియేషన్ ప్రెసిడెంట్‌గా పార్థసా రథి, వైస్ ప్రెసిడెంట్‌గా అనిల్‌కుమార్‌నాయక్, జనరల్ సెక్రెటరీగా లోకేశ్వర్‌రెడ్డి, ట్రెజరర్‌గా వంశీబాబు, ప్రెసిడెంట్ బి.శ్యాంకుమార్, అసోషి యేషన్ ప్రెసిడెంట్ పార్థసారథి, జనరల్ సెక్రెటరీ లోకేశ్వర్‌రెడ్డి, మహిళా విభాగం జనరల్ సెక్రెటరీగా ఉమెన్ దుర్గ, వైస్ ప్రెసిడెంట్‌గా ఇక్బాల్, అనిల్‌కు మార్ నాయక్, చక్రధర్, పవన్, చెన్నకేశవులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సురేష్ నాయక్, జాయింట్ సెక్రెటరీగా హాజీ వలి, నాగరాజు, రమేష్, మస్తాన్, బాలకృష్ణ, డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శివ ప్రసాద్, శ్రీనివాసులు, రామాంజినోయులు, ఇలియాజ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భ ంగా నూతన ఉమ్మడి జిల్లా కార్యవర్గానికి వి ద్యాశాఖ అధికారులు, ఉద్యోగులు, ఎంఈఓ లు, పలువురు హెచ్ఎంలు, ఉపాధ్యాయ సంఘా ల నాయకులు, పలువురు టీచర్లు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామని, ఉద్యోగులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే సంఘం దృష్టికి తీసుకురా వాలని, ఉద్యోగుల సంక్షేమంతోపాటు సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు.

శ్యామ్‌కుమార్

లోకేశ్వర్‌రెడ్డి

న్యాయవాది శేషాద్రి మరణానికి కారణమైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి

- ఐఏఎల్ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి డిమాండ్

అనంతపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

సివిల్ తగాదాలో న్యాయవాది శేషాద్రిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఆయన గుండె పోటుతో మరణించిన సంఘటనను ఇండియన్ అసోషియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) తీవ్రంగా ఖండిస్తోంది. అందుకు కారణమైన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేసి సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఇండియన్ అసోషియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) జాతీయ కార్యవర్గ సభ్యులు జె.రాజారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. శనివారం సివిల్ తగాదాలో మాట్లాడాలని పోలీస్‌స్టేషన్‌కు పిలపించిన పోలీసులు దురుసుగా ప్రవర్తించడం వల్లనే న్యాయవాది శేషాద్రి హఠాత్మరణం పొందారని న్యావాది వెంట వెళ్లి జూనియర్ న్యాయవాదులను పోలీస్‌స్టేషన్‌లోకి అనుమతించకుండా అత్యంత క్రూరంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. ఇచ్చట సివిల్ తగాదాలు పరిష్కరించబడవు అనే వ్యాఖ్యలు పోలీస్‌స్టేషన్‌లో గోడ రాతలుగా మిగిలిపోయాయని, కొద్దిమంది పోలీస్ అధికారులు వ్యవహార శైలి ప్రజలకు, పోలీస్‌స్టేషన్లకు న్యాయం కోసం వెళ్తే బాధితులకు తీవ్ర భయాందోళనలు కలిగించే విధంగా ఉందన్నా రు. సివిల్ కేసుల్లో స్టేషన్‌కు పిలిపించి చట్ట విరుద్ధమైన పంచాయితీలు నిర్వహించడం, వినకపోతే బాధి తులపైనే అక్రమ కేసులు బనాయించడం పరిపాటిగా మారిందన్నారు. ఇటువంటి వ్యవహారాలు కొనసాగిస్తున్న రాజకీయాలు అండతో స్టేషన్‌కు వచ్చిన పోఓలీస్ అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాలు కూడా బేఖాతరు చేసే పరిస్థితి కొనసాగడం శోచనీయం. న్యాయవాది మృతికి బాధ్యత వహిస్తూ ప్రభుత్వం వెంటనే వారి కుటుంబ సభ్యులకు కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ ఉన్నతా ధికారులు తగు చర్యలు తీసుకోవాలని రాజారెడ్డి డిమాండ్ చేశారు.

ఐఏఎల్ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి

ప్రైమరీ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీ ఓటర్లకు ఈకెవైసి సర్వే పూర్తి చేస్తాం

గ్రేడ్I పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా,

అనంతపురం రూరల్,డిసెంబర్29ప్రభాతవార్త:

అనంత రూరల్ మండంలోని ప్రైమరీ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీ ఓటర్లకు అందరికి ఈకెవైసి సర్వే సకాలంలో పూర్తి చేస్తామని గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శి కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా తెలిపారు. అనంత రూరల్ మండలం కక్కలపల్లి క్లస్టర్ పరిధీలోని గ్రామాల్లో ప్రైమరీ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీ ఓటర్లగా మ్యాపింగ్ అయిన వారికి ఈకెవైసి సర్వే కార్యక్రమం నిర్వహించమని గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా తెలిపారు.ఈ సందర్భంగా గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా మాట్లాడుతూ ఈ నెల 30 లోపు మండలంలోని కక్కల పల్లి,రుద్రంపేట,కక్కలపల్లికాలనీ,కురుకుంట, కాటీగాని కాల్వలో ప్రైమరీ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీ ఓటర్లకు అందరికి ఈకెవైసి సర్వే పూర్తి చేయాలని పై అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వారి ఆదేశాల మేరకు రూరల్ మండలం ఐదు గ్రామ పంచాయి తీలో ఉదయం 8 గంటల నుంచి ప్రైమరీ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీ ఓటర్లకు ఈకెవైసి సర్వే చేయడం జరుగుతుందన్నారు. 30 లోపు ప్రైమరీ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీ ఓటర్లకు అందరికి ఈకెవైసి పూర్తి చేస్తామన్నారు.

ఈకెవైసి సర్వే చేస్తున్న కార్యదర్శి యు.హిదయతుల్లా.

ట్రాక్టర్ ట్రాలి బోల్తా పది మంది కూలీలకు గాయాలు

గార్లదిన్నె డిసెంబర్ 29ప్రభాత వార్త :గార్లదిన్నె మండల కేంద్రంలోని కామలాపురం గ్రామంలో ట్రాక్టర్ ట్రాలి బోల్తా పది మంది కూలీలకు గాయాలయ్యాయి..ఆదివారం మాజీ సర్పంచ్ కొండయ్య తోటలో మందు పెట్టడానికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబో యినప్పుడు ప్రమాదం చోటు చేసుకుంది..ఈ ప్రమాదంలో ట్రాక్టర్ లో కూర్చున్న పది మంది కూలీలకు తీవ్రగాయా లయ్యాయి..నలుగురు కూలీలకు కాళ్ళు, చేతులు విరిగినట్లు స్థానికులు తెలిపారు.. వారిని మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు.. ప్రమాద సంఘటన తెలుసుకున్న శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటి మడుగు కేశవరె డ్డి ఆసుపత్రికి చేరుకొని వారిని పరామర్శించారు.. మెరుగైన వైద్యం అంది ంచాలని డాక్టర్లను కోరారు...

చికిత్స పొందుతున్న కూలీలను పరామర్శించిన ద్విసభ్య కమిటీ సభ్యుడు కేశవరెడ్డి.

వ్యవసాయ,హర్టికల్చర్ సంక్షేమ పథకాలపై అధికారులు రైతులకు ఎక్కడ అవగాహన కల్పిస్తున్నారు. రాచానపల్లి ఎంపిటిసి I ఎంపిటిసి కృష్ణారెడ్డి

అనంతపురం రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ,హర్టికల్చర్ శాల ద్వారా సంక్షేమ పథకాలు సబ్సిడీ పరికరాలపై రైతులకు అందించే వాటీ గురించి కనీసం గ్రామ స్థాయిలో అవగాహన గాని ,ప్రచార కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ కార్యమ్రాలకు సంబందించిన వాటీకి మాకు ఏలాంటీ సమాచారం ఇవ్వడం లేదని రాచానపల్లి ఎంపిటిసి 1 కృష్ణారెడ్డి అధికారులను నిలదీశారు. వ్యవసాయ,హర్టికల్చర్ అధికారులు మండలంలో తూతు మంత్రంగా పొలం పిలుసోందని కార్యక్రమం నిర్వహించి చేతులు దూలుపూకోవడం జరుగుతుంది తప్ప వారు మా శాఖల నుంచి రైతులకు పలన సబ్సిడీ పథకాలు రైతులకు ఉన్నాయని తెలిపిన పాపన పోలేదన్నారు. వారు కేవలం సమావేశంలో మాత్రమే రైతులకు ఇన్ని సబ్సిడీ పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలుపుతారు ఆ తరువాత వారు ఏవరికి అందుబాటులో ఉండరన్నారు. వ్యవ సాయ,హర్టికల్చర్ శాల అధికా రులు ఉన్నందని రైతుల సంక్షేం, అభివృద్ధి కోసమేన్నాని కాని వారు ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా అందించే సంక్షేమ పథకాలను తెలపడం లేదని వీరి వలన ప్రభుత్వంపై రైతులు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారని ఇప్పటికైనా అధికారులు రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలను తెలియ జేయాలన్నారు.

సమావేశంలో అధికారులను నిలదీస్తున్న ఎంపిటిసి కృష్ణారెడ్డి

కెప్టెన్లతో సమావేశం

కెప్టెన్లతో సమావేశమైన దృశ్యం

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా వున్న క్రీడాకారు లను ప్రోత్సహించేందుకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిం చనున్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించ నున్నారు. టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో కెప్టెన్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మ్యాచ్‌లకు సంబంధించిన పిక్చర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి క్రికెట్ ఆడుతున్న టీముల కెప్టెన్లు, వైస్‌కెప్టెన్ల సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా పిక్చర్లను ఏర్పాటు చేశారు. జనవరి 6వతేదీ నుండి టోర్నమెంట్ ప్రారంభమవుతుందని నిరా వ్యాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు కౌన్సిలర్ విజయ్‌కుమార్, కందన్, సుధీర్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనం బోల్తా.... ఇద్దరు దుర్మరణం

బళ్లారి, డిసెంబర్29, ప్రభాతవార్త; పేద ప్రజలకు చౌక డిపోల ద్వారా పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం కాస్త చీకటి వ్యాపారుల పరమయ్యింది. తాజాగా రేషన్ బియ్యం బస్తాలను అక్రమంగా తరలిస్తున్న బ్లాక్ మార్కెట్ ముఠా వ్యక్తులకు చెందిన వాహనం ఒకటి జిల్లాలోని కురుగోడు వద్ద అదుపు తప్పి బోల్తా కొట్టిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందగా మరొక వ్యక్తి తీవ్రంగా గాయపడి చికిత్సకై ఆసుపత్రిలో చేరిన ఘటన జరిగింది. ఈ ఘటనలో మరో ఇద్దరు కొద్దిపాటి గాయాలతో ప్రాణాలతో బయట పడ్డారు. తెలిసిన సమాచారం మేరకు జిల్లాలో అక్రమంగా చౌకడిపోల నుంచి రేషన్ బియ్యాన్ని సేకరించి దొడ్డిదారిన మళ్లించి వ్యాపారం చేసుకుంటున్న ముఠాలు విస్తరించాయి. తమ కార్యకలాపాలు చౌకడిపోలకు రేషన్ బియ్యం బస్తాలు చేరగానే తమ కార్యకలాపాలు ఈ ముఠాలోని సభ్యులు ప్రారంభిస్తారు. చౌకడిపోల డీలర్ల నుంచి వీరు రేషన్ బియ్యాన్ని సేకరించి వాహనాల్లో తరలించి బెంగళూరు, మంగళూరు, మైసూరులాంటి నగరాలకు తరలించడం పరిపాటి. శనివారంనాడు కురుగోడు పరిధిలోని వివిధ గ్రామాల్లో సేకరించిన రేషన్ బియ్యాన్ని బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా వాహనం ప్రమాదానికి గురై రోడ్డు పై నుంచి దిగువకు ఫల్టీ కొట్టి బోల్తా పడింది. కేఏ34 సీ0449 నంబర్ గల ఈ వాహనం కోళూరు క్రాస్ నుంచి కురుగోడు వైపుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బాదనహట్టి రంగప్ప(40), కల్లుకంభ పరమేష్(32) మృతి చెందిన వ్యక్తులుగా కురుగోడు పోలీసులు తెలిపారు. అతివేగంగా వాహనాన్ని డ్రైవర్ నడపడం వల్లే ప్రమాదానికి కారణమైనట్లు తెలిసింది. ఆ సమయంలో వాహనంలో ఐదు మంది ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. సమాచారం తెలియగానే కురుగోడు పోలీస్‌స్టేషన్ సీఐ, ఎస్ఐ తదితర పోలీసు సిబ్బంది ఘటనా స్థలాన్ని సందర్శించి మృతదేహాలను స్వాధీన పరుచుకుని పోస్టుమార్టంకు ఆదోనికి తరలించారు. ఇటీవలి కాలంలో జిల్లాలో రేషన్ బియ్యం దొంగ రవాణా మితిమీరి పోయినట్లు సార్వజనికులు ఆరోపిస్తున్నారు. రేషన్ బియ్యం తరలింపు కోసం దొంగ వ్యాపారులు ముఠాలుగా ఏర్పడి తమదైన ప్రాంతాలుగా చేసుకుని అక్రమ దందా నిర్వహిస్తున్నారని, పోలీసులు, ఆహారశాఖ అధికారులు దాడులు నిర్వహించకపోకనే రేషన్ బియ్యం అక్రమార్కుల్ని అదుపులోకి తీసుకురావడంలేదని, పెద్ద ఎత్తున ఆరోపణలు వినవస్తున్నాయి. జరిగిన ఈ ఘటనతో జిల్లా ఆహారశాఖ అధికారులు ఉలిక్కిపడ్డారు. సమాచారం తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఘటనా స్థలాన్ని సందర్శించి కురుగోడు పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని రికార్డుల పరిశీలన జరిపారు. జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు సమాచారం చేరవేశారు.

మృతిచెందిన ఇద్దరు వ్యక్తులు

అపుస్మా రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్‌గా కుసుమ పుల్లారెడ్డి

అనంతపురం న్యూటౌన్,

డిసెంబర్ 29 ప్రభాతవార్త

గుంటూరులో జరిగిన అపుస్మా రాష్ట్ర సర్వ సభ్య సమావేశంలో అనంతపురం జిల్లాకు చెందిన మాజీ జిల్లా అధ్యక్షులు కుసుమ పుల్లారెడ్డిని రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్‌గా, కళ్యాణదుర్గా నికి చెందిన బాబును రాష్ట్ర వైస్ ప్రెసిడెం ట్‌గా, గుంతకల్‌కు చెందిన కె.నాగా ర్జునను, లీగల్ అడ్వైజర్‌గా ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది. రా ష్ట్ర కమిటీలో కీలక పదవులు అనంతపురం జిల్లాకు రావడం చాలా సంతో షంగా ఉందని అపుస్మా అనంతపురం జిల్లా కార్యవర్గం హర్షం వ్యక్తం చేసింది.

అపుస్మా నూతన రాష్ట్ర కమిటీ నేతలు

విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత వైకాపాదే

- జనసేన పార్టీ మండల కన్వీనర్

శింగనమల,

డిసెంబర్ 29 ప్రభాతవార్త

విద్యుత్ చార్జీలు పెంచడానికి కారణం వైఎస్ఆర్‌సిపి అని జనసేన మండల కన్వీనర్ తోటా ఓబుళేసు అన్నారు. వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి రాగానే నెలరోజుల్లోనే విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలకు షాకిచ్చారని, ఒక్కసారిగా 15 శాతం విద్యుత్ చార్జీలను పెంచిన ఘనత వైఎస్ఆర్‌సిపిదే అన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత సోలార్ విండ్ పెట్టుబడి దారులను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారన్నారు. వైకాపా ప్రభుత్వంలో పెంచిన చార్జీల పట్ల ఆ పార్టీ నాయకులు నిరసనలు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై వైసీపీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తే జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి ప్రతిఘటన తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకులు తోట రామ్మోహన్ పాల్గొన్నారు

తోటా ఓబులేసు, తోట రామ్మోహన్

విజన్ ఆధ్వర్యంలో రతన్‌టాటా జయంతి

పచ్చదనం పరిశుభ్రతపై నాటకం నిర్వహిస్తున్న విద్యార్థులు

యాడికి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో విజన్ విద్యార్థులు, గ్రామ ప్రజల సమక్షంలో ఆదివారం భారత ప్రముఖ పారిశ్రామికవేత్త, సేవా కార్యక్రమాల సృష్టికర్త రతన్‌టాటా జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రపంచ పారిశ్రామిక రంగంలో మన దేశంలో చిన్న వస్తువుల నుండి కార్ల తయారీ సంస్థలు, ఎన్నో అంతర్జాతీయ బహుళ ఉత్పత్తుల కంపెనీలు స్థాపించి సామాన్యుడు అనుభవించే నానో కార్ల తయారికి కారణమైన గొప్ప వ్యక్తి రతన్‌టాటా అని కొనియాడారు. తన సంపదలో అర్థభాగం సేవా కార్యక్రమాలకు ఖర్చు చేసి దేశభక్తిని చాటుకున్న గొప్ప మానవతావాది అని కొనియాడారు. పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ కవర్ల నిషేధం గురించి విజన్ విద్యార్థులు చేసిన పలు కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్,

డిసెంబర్ 29 ప్రభాతవార్త

సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతు ందని జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధిక రులు పాల్గొంటారని ప్రజలు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు సమస్యలను అర్జీల రూపంలో అందచేయాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాసప్రజలు సద్వినియోగం చేసుసు కోవాలని ఆయన కోరారు.

జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

శింగనమలలో చిరుత సంచారం..?

శింగనమల,

డిసెంబర్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రానికి ఆనుకుని ఉన్న తోటల్లో చిరుత సంచరిసున్నట్లు రైతులు భావిస్తున్నారు. ముఖ్యంగా శనివారం రాత్రి పూల ప్రసాద్ తోటలో రాత్రి సమయంలో చిరుత సంచరించినట్లు రైతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. తోటలో కాపలాగా కుక్కలు, కుక్కపిల్లలను పెంచుతున్నట్లు తెలిపారు. అయితే అర్థరాత్రి సమయంలో కుక్కలు శబ్దం చేయగా లేచి పరిశీలించడంతో అప్పటికే ఐదు కుక్కపిల్లలు కనిపించకుండా పోయాయని, పొద్దున్నే నిశితంగా పరిశీలిస్తే చిరుత పాదాల గుర్తులు ఉన్నట్లు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారాన్ని ఇచ్చినట్లు ఆయన తెలిపారు. చిరుతతో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఫారెస్ట్ అధికారి రామ్మోహన్‌కి సమాచారం ఇవ్వగా ఆయన కొన్ని సూచనలు చేశారు. ముఖ్యంగా చిరుత సంచరించే ప్రాంతంలో రైతులు వెలుతురు ఉండేలా చూసుకోవాలని, కొద్దిరోజులు కుక్కపిల్లలను వేరేచోట దూరంగా ఉంచాలని లేకుంటే మరోసారి అక్కడికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. సోమవారం వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలిస్తామని తెలిపారు.



చిరుత పాదాల గుర్తులు

ఆర్యవైశ్య అసోసియేషన్‌చే వార్షిక సామాన్యసభ

ఆర్యవైశ్య వార్షిక సామాన్యసభలో పాల్గొన్న సమాజం పదాధికారులు, సభ్యులు

బళ్లారి, డిసెంబర్29, ప్రభాతవార్త; నగరంలోని ఆర్యవైశ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో వార్షిక సర్వసభ్య సభ జరిగింది. నగరంలో సుమారు ఆరు దశాబ్దాలపాటు సుధీర్ఘ సామాజిక సేవ ద్వారా సంస్థ గుర్తింపు పొందిందని సంస్థ ప్రొసీడింగ్ అధికారిగా ఉన్న పత్తి గోపాలకృష్ణ తెలిపారు. సంస్థ కార్యదర్శి సొంతగిరిధర్ సభ వార్షిక నివేదికను వివరించారు. సభలో ఆడిట్ రిపోర్టు, ఆర్యవైశ్య సంస్థ సామాజిక కార్యాల గురించి చర్చించారు. 2024 నుంచి 2027 సంవత్సరానికి సంబంధించి నూతన పాలకమండలికై ఎన్నికలు జరుగగా, పాలక మండలిలో సుమారు 24 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో మొత్తం 24 పాలకమండలి సభ్యుల పోస్టులకు గానూ 65 నామినేషన్లు స్వీకరించగా, అందులో కొందరు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా, 36 మంది ఎన్నికల్లో పోటీకి నిలిచారు. పోటీ చేసిన మొత్తం 36 మందిలో మారుతీప్రసాద్ 389 ఓట్లను పొంది ప్రథమ స్థానంలో ఉండగా, హెచ్.ఆర్.బాలనాగరాజ్ 386 ఓటుపొంది ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంలో ప్రస్తుత పాలకమండలి అధ్యక్షులు డా.బి.ఎల్.రమేష్‌గోపాల్, నామా నాగరాజ్, సొంత గిరిధర్, జె.సి.శ్రీధర్ తదితర సమాజం ప్రముఖులు పాల్గొన్నారు.

బళ్లారిలో ఏఐడీఎస్ఓ 70వ సంస్థాపన దినాచరణ

బళ్లారి, డిసెంబర్29, ప్రభాతవార్త; నగరంలోని ఆర్‌వైఎంఈసీ ఇంజనీరింగ్ కాలేజీలో ఏఐడీఎస్ఓ 70వ సంస్థాపన దినాచరణ సందర్భంగా ధ్యేయ ఉద్దేశ గురించి చర్చ, ది లెజెండ్ ఆఫ్ భగత్‌సింగ్ సినిమా ప్రదర్శన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఏఐడీఎస్ఓ ఉపాధ్యక్షురాలు సీఎం అపూర్వ మాట్లాడుతూ విద్య-మా నవతా-సంస్కృతి కాపాడేందుకు మరియు సార్వజనిక విద్య బలపరిచేందుకు గ్రామీణ స్థాయి నుంచి పోరాటం జరిపే దిశలో 70వ ఏఐడీఎస్ఓ సంస్థాన దినాన్ని జరుపుకుంటున్నట్లు చెప్పారు. విప్లవ పోరాట యోధుడు తమ నాయకుడు, ఉపాధ్యాయుడైన కామ్రేడ్ శివదాస్ ఘోష్ చింతనల ప్రాతిపదికపై పశ్చిమబెంగాల్‌లో 1954 డిసెంబర్ 28న ఏఐడీఎస్ఓ ప్రారంభించారని తెలిపారు.నేడు దేశవ్యాప్తంగా 30కి పైగా రాష్ట్రాల్లో ఏఐడీఎస్ఓ కార్యం నిర్వహిస్తూ దేశంలో అతిపెద్ద విప్లవ విద్యార్థి సంఘంగా విరాజిల్లుతుందని, నేడు విద్యార్థులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై పోరాడేందుకు విద్యార్థుల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఏఐడీఎస్ఓ కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంలో జిల్లా కార్యదర్శి కంబలి మంజునాథ్, జిల్లాధ్యక్షులు కె.ఈరన్న, ఎం.శాంతి, ఉమ, నిహారిక తదితర వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సీఎం అపూర్వ

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయండి

- కార్యకర్తల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎంహెచ్.ఇనాయతుల్లా

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా

కదిరి డిసెంబర్ 29 ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుళ్లాపనిచేయాలని సత్యసాయి జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎంహెచ్ ఇనాయతుల్లా పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా త్వరలోనే మండల అధ్యక్షులు, పట్టణ కన్వీనర్లు, ఇన్‌చార్జ్ పదవులు ప్రకటించబోతున్నావన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పని చేసి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మోహన్‌గాంధీ, ఇందాదుల్లాఖాన్, కెకె కుదాబకాష్, మహిళా అధ్యక్షురాలు నీలోఫర్, షౌకతలికాన్, బాబా, ఫయాజ్, ఇర్ఫాన్, మస్తాన్, రఫి, బాబు, జాఫర్, మహేష్, చంద్రలు పాల్గొన్నారు.

కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం పెనుకొండ పట్టణంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని కురుబ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులుగా ఆర్వేట్ పద్మావతి (అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్), ప్రధాన కార్యదర్శి గా మంగళకుంట నాగరాజు(ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్)ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఎంపికైన నూతన కార్యవర్గాన్ని ఆంధ

04ATP29_04ATP29.qxd 29-12-2024 PM 10:55 Page 1

గురుకుల పాఠశాలల్లో అదనపు సీట్లు కేటాయించండి

- నసనకోట ఎంజేపి పాఠశాలను జూనియర్ కళాశాలకు అప్ గ్రేడ్ చేయండి - ఎంజేపి గురుకుల పాఠశాలల సెక్రెటరీకి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి - వెంకటాపురంలో ఎమ్మెల్యే సునీతను కలసిన ఎంజేపి సెక్రెటరీ కృష్ణమోహన్

రామగిరి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలో గురుకుల పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి ప్రతి తరగతికి అదనపు సీట్లు కేటాయించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంజెపి గురుకుల పాఠశాలల సెక్రెటరీ కృష్ణమోహన్ జిల్లా పర్యటనలో భాగంగా రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని పేరూరు, నసనకోట ఎంజేపి బాల బాలికల పాఠశాలల పరిశ్రలనకు వచ్చారు. ఈ క్రమంలో ఆయన వెంకటాపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలల్లో ఉన్న పరిస్థితుల గురించి చర్చించారు. రామగిరి ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతమని, ఈ ప్రాంతంలో రైతులు, కూలీలు ఎక్కువగా ఉన్నారన్నారు. వీరి పిల్లల్ని దూర ప్రాంతాలకు వెళ్లి చదివించే పరిస్థితి ఉండదన్నారు. అందుకే ఎక్కువగా పేరూరు, నసనకోట ఎంజేపి గురుకుల పాఠశాలల మీద ఆధారపడ్డారన్నారు. ఈ నేపథ్యంలో తగినన్ని సీట్లు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే ఏడాది నుంచి అదనపు సీట్లు, తరగతులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నసనకోట ఎంజేపి గురుకుల బాలికల పాఠశాల 10వ తరగతి వరకే ఉందన్నారు. 10 తర్వాత చాలా మంది బాలికల్ని దూర ప్రాంతాలకు పంపించలేక చదువు ఆపేస్తున్నారన్నారు. అందుకే ఇక్కడ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తే ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే ఈ విషయంపై సంబంధిత మంత్రికి వినతి పత్రం ఇవ్వగా ఆ ఫైల్ అదనపు సమాచారం కోసం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నట్టు తెలుపుతూ వారికి కావలసిన సమాచారాన్ని అందజేసి వచ్చే విద్యా సంవత్సరంలో జూనియర్ కళ్ళాశాలను ప్రారంభించడానికి చర్యలు తీసుకో వాలని కోరారు. మరోవైపు పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించానలి వాటి కోసం పూర్తి స్థాయిలో నిధులు వచ్చేలా చూడాలన్నారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అన్ని అంశాలకు ఎంజేపి గురుకుల పాఠశాల సెక్రెటరీ కృష్ణమోహన్ సానుకూలంగా స్పందించారు. సాధ్యాసాధ్యాలు పరిశీలించి, వీటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

ఎంజెపి సెక్రెటరీ కృష్ణమోహన్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

వ్యవసాయంలో సాంకేతికత చాలా అవసరం

సాగులో యాంత్రీకరణ ఇందులో భాగమే - అందుకే ప్రభుత్వం ఆదిశగా రైతులను ప్రోత్సహిస్తోంది - పంట కోత యంత్రాల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత - సబ్సిడీ పై పంట కోత యంత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత.

అనంతపురం రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త :వ్యవసాయంలో సాంకేతికత చాలా అవసరం అని.. సాగులో యాంత్రీకరణ కూడా ఇందులో భాగమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని రైతులకు సబ్సిడీపై పంట కోత యంత్రాలను ఆమె పంపిణీ చేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు, టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. కనగానపల్లి మండలం తూముచర్ల గ్రామానికి చెందిన కురుబ మల్లే వసినేరప్ప, చెన్నేకొత్తపల్లి మండలం వెంకటాంపల్లి గ్రామానికి చెందిన అశ్వర్థ రెడ్డి, ప్యాదిండి గ్రామానికి చెందిన చంద్రాచర్ల నరసింహులుకి సబ్సిడీపై యంత్రాలను ఎమ్మెల్యే సునీత అందజేశారు. ఒక్కో యంత్రం విలువ 5లక్షల 70వేలు కాగా.. ప్రభుత్వం 2లక్షల రూపాయలు సబ్సిడీ ఇస్తోంది. మిగిలిన 3లక్షల 70వేల రూపాయలు రైతు చెల్లించాల్సి ఉంటుంది.

యంత్రాలు అందుకున్న రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా ఇలాంటి యంత్రాలు వస్తాయని ఆశించామని.. కానీ ఎక్కడా ఆ ఊసే లేదన్నారు. ఈ రోజు ఎమ్మెల్యే సునీత సహకారంతో యంత్రాలు అందాయని రైతులన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇటీవల కాలంలో రైతులకు పెట్టుబడుల భారం పెరిగిపోయి వ్యవసాయం భారమైందన్నారు. ఇందులో ముఖ్యంగా కూలీల ఖర్చు ఎక్కువగా ఉందని.. పైగా కూలీల కొరత కూడా ఉందన్నారు. దీనిని అధిగమించేందుకు ఈ యంత్రాలు ఉపయోగపడుతాయన్నారు. వ్యవసాయాన్ని సులభతరం చేసే విధంగా సాంకేతికత తీసుకు రావాలని మొదటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారని.. అందులో భాగంగానే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు వివరించారు. ఈ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మరికొంత మంది రైతులకు ఇలాంటి యంత్రాలు ఇతర అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సూర్యనారాయణ, మాజీ జెడ్పిటిసి మేకల, వేణుగోపాల్, పామురాయి రఘు, చిన్న ంపల్లి మాజీ సర్పంచ్ కొండయ్య, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు వ్యవసాయ యంత్రాలను అందజేస్తున్న దృశ్యం.

శాస్త్రీయతతో కూడిన విద్యను అందించాలి

- డాక్టర్ గేయానంద్, మాజీ ఎమ్మెల్సీ జెవివి రాష్ట్ర అధ్యక్షులు జనవిజ్ఞాన వేదిక డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం అర్బన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

ప్రభుత్వాలు విద్యార్థులకు శాస్త్రీయతతో కూడిన విద్యను అందించాలని అప్పుడే మూడు నమ్మకాలకు తావులేని సమాజాన్ని నిర్మించవచ్చని మాజీ ఎమ్మెల్సీ జెవివి రాష్ట్ర అధ్యక్షులు డా.గేయానంద్ పేర్కొన్నారు. స్థానిక సంగమేష్ నగర్‌లోని జెవివి కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు శాస్త్రీయతతో కూడిన విద్యను అందించలేకపోతే వారికి సమస్యల పట్ల అవగాహన, విశ్లేషించే తీరు లేకపోవడం వల్ల నమ్మకమేదో మూఢనమ్మకం ఏదో తెలుసుకోలేరని, అందుకు విద్యార్థులకు శాస్త్రీయతతో కూడిన విద్య చాలా అవసరమని దాన్ని అందించాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వాలదేనని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సమాజంలో ప్రభలమైన సాంప్రదాయాల వల్ల ఏర్పడిన మూడు నమ్మకాలపై తిరిగి అవగాహన కల్పించాలని, ఆచరణ సాధ్యమైన విషయాలను విడదీసి అనవసరమైన వాటిని వ్యతిరేకించినప్పుడే పటిష్టమైన శాస్త్రీయ దృక్పథం కలిగిన సమాజాన్ని నిర్మించవచ్చని మనమంతా అందుకోసం కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు విశ్రాంత అధ్యాపకులు రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సమావేశం అనంతరం జెవివి డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ సాకే భాస్కర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు వెంకటరామిరెడ్డి, లక్ష్మీనారాయణ, నాయకులు జీలాన్ బాషా, గాంగేనాయక్, వీరరాజు, చిత్తప్ప, రామిరెడ్డి, తిరుపాలు, సురేష్, ముత్యాలు, లక్ష్మీనారాయణ, ప్రసాద్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్-2025, డైరీలను ఆవిష్కరిస్తున్న దృశ్యాలు

జాతీయ ఏకీకృత మార్కెట్ విధానం రద్దు చేయాలి

- ఎపి రైతు సంఘం నిరసన

అనంతపురం, డిసెంబర్ 29, ప్రభాకర్ వార్త బ్యూరో

కేంద్ర ప్రభుత్వం బిజెపి సర్కార్ తీసుకువచ్చిన జాతీయ ఏకీకృత మార్కెట్ విధానం రద్దు చేయాలని ఆదివారం గుత్తి రోడ్డు పశువుల సంత వద్ద రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేశారు

ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అనాదిగా నిర్వహించే సంతలపై మోడీ ప్రభుత్వం కన్ను పడిందని క్రమేపి ప్రైవేటీకరించేందుకు కార్పొరేట్ల హస్తగతం చేసేందుకు బిజెపి సర్కార్ పూను కోవడం దుర్మార్గం దేశ వ్యాప్తంగా రాష్ట్రంలో సంతలు మార్కెట్లను అగ్రి బిజినెస్ సెంటర్లుగా మారుస్తామని జాతీయ ఏకీకృత మార్కెట్ విధానం పేరిట రూపొందించిన ప్రేమ్ వర్క్‌లో స్పష్టం చేసి రాష్ట్రంలో సంతలు మార్కెట్లను ఆదానీ అంబానీలకు కట్టపెట్టడానికి రాష్ట్రాలకు పంపిన ముసాయిదా పాలసీలో రైతులకు నష్టం చేసే ప్రతిపాదనలు చేసిందికావున రైతులు వ్యవసాయ కార్మికులు తమ ఉత్పత్తులను అమ్ముకోవడం సాంప్రదాయంగా వస్తున్నది, ఇప్పటికే స్థానిక వ్యాపారులు దళారుల పాత్ర సంతల్లో ఉంటుంది ప్రైవేటీకరణ చేస్తే చిన్న వ్యాపారులకు కూడా నష్టం జరుగుతుంది కావున రైతులకు నష్టం చేసే కేంద్ర ప్రభుత్వం పంపిన జాతీయ ఏకీకృత మార్కెట్ విధానం ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు నష్టం చేసే జాతీయ మార్కెట్ విధానం అమలకు పూనుకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు రైతు సంఘం నాయకులు సోముల దొడ్డి రామకృష్ణారెడ్డి వన్నూరప్ప రంగారెడ్డి ఓబులేసు ఎర్రగుంట్ల మహానంద్ రెడ్డి నాగరాజు శ్రీనివాసులు నారాయణ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేస్తున్న దృశ్యం

నూతన సంవత్సరానికి గ్రీటింగులు బొకేలు వద్దు - మొక్కలే ముద్దు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

జనవిజ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం టవర్ క్లాక్ దగ్గర బొకేలు గ్రీటింగ్‌లు వద్దు మొక్కలే ముద్దు అని జిల్లా ప్రధాన కార్యదర్శి కడపల మధన్‌మోహన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుగాలి గోపాల్‌నాయక్ మాట్లాడుతూ.. మొక్కల ప్రాముఖ్యతను తెలియజేస్తూ 1730 సంవత్సరం రాజస్థాన్‌లో జరిగిన బిష్నోయి తెలుగు పోరాటాన్ని తెలియజేస్తూ, వారు చేసిన త్యాగాలని తెలియజేశారు. రాజా అభయ్‌సింగ్ రాజు భవనం కట్టడానికి చెట్లను నరుకుతూ ఉంటే ఆ తెగలకు సంబంధించిన అమృతాదేవి 363 మంది స్త్రీలు చెట్లను కొట్టేయకుండా చెట్లను వాటేసుకుంటారు. అప్పుడు రాజు చెట్ల తోపాటు 363 మంది స్త్రీలను నరికి వేయడం జరుగుతుంది. ఈ దుర్ఘటన జరిగిన తర్వాత రాజు అభయ్‌సింగ్ మనసు మార్చుకుని చెట్లు కోసం వారు చేసిన ప్రాణ త్యాగాలను గొప్పతనాన్ని గుర్తించి చెట్లను పెంచాలి, చెట్లను నరకరాదని శాసనం చేస్తారు. అందుకే నగర ప్రజలందరూ నూతన సంవత్సరానికి మొక్కలు నాటి మహావృక్షాలు చేసి పర్యావరణాన్ని కాపాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.అశోక్‌నాయక్, జిఎస్టీ శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధర్మసింలు మాట్లాడారు. బొకేలు వద్దు మొక్కలే ముద్దు అని నినాదాలు చేస్తూ నగర ప్రజలకు మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా సమతా కన్వీనర్ పి.సంధ్య రాణిరెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా సమతా కన్వీనర్ ప్రవీణారెడ్డి, శ్రీమధుసూదన్‌రెడ్డి, నారాయణ స్వామి, విద్యార్థిని గాయత్రి, విద్యార్థులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

జనవరి 1న మొక్కలను పంచాలని అవగాహన కల్పిస్తున్న జన విజ్ఞాన వేదిక నేతలు

వర్గీకరణ కల సాకారమయ్యే సమయం అసన్నమైంది

ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కుమారస్వామి

ఎస్సీలు కులగణనపై సచివాలయాల వద్ద వివరాలను సరిచూసుకోవాలి

పామిడి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

కొన్నేళ్ళుగా సుధీర్ఘ పోరాటాలు అనేకమంది మాదిగల ప్రాణత్యాగాలకు ఫలితం ఎస్సీ వర్గీకరణ కళ సాకారమయే సమయం అసన్నమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కుమారస్వామి పేర్కొన్నారు. ఎస్సీ కులగణనపై సచివాలయాల్లో ప్రదర్శించిన జాబితాలో తమ వివరాలు ఉన్నాయో.. లేదో.. ఎస్సీలు సచివాలయాలను సందర్శించి సరిచూసుకోవాలని ఆదివారం 'ప్రభాతవార్త' ద్వార తెలియజేశారు. సచివాయాల్లో ప్రదర్శించిన జాబితాలో కొందరు ఎస్సీలు తమ పేర్లను మార్పు చేసుకోకుండా చర్చీలకు వెళ్తూ గృహాల్లో క్రిష్టియన్ మతానికి సంబందించిన దేవుని ఫోటోలను పెట్టుకున్న వారి పేర్లను క్రిష్టియన్ మతం అని నమోదు చేసినట్లు మా దృష్టికి వచ్చిందని అందువల్ల ఎస్సీ కులానికి చెందిన ప్రతిఒక్కరూ సచివాలయాల్లో ప్రదర్శించిన జాబితాను పరిశీలించి అభ్యంతరాను తెలియజేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ నెంబర్ 91ని విడుదల చేసి ఎస్సీ జనాభా వారి స్థితి గతులపై ప్రస్తుతం ఉన్నటువంటి వివరాలంతో కూడిన జాబితాను సచివాలయాల్లో ప్రదర్శించి సమస్యలు తప్పులు ఉన్నట్లైతే ఎస్సీల నుండి వచ్చిన అభ్యంతరాలను సోషల్ ఆడిట్ ద్వార తుది జాబితాను సిద్దం చేసేందుకు చర్యలు చేపట్టిందని కుమారస్వామి వెల్లడించారు.



కుమారస్వామి.

బిసిల ఐక్యతే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా లచ్చన్న విగ్రహాల శుద్ధి

- బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌బాబు

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

నూజివీడులో కీర్తి శేషులు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ సందర్భంగా చోటు చేసుకున్న సంఘటనలు, తదనంతర పరిణామాలకు ప్రతి స్పందనగా.. ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు అనంతపురం జిల్లా అధ్యక్షులు విబి భాస్కర్‌బాబు నేతృత్వంలో బిసిల ఐక్యతే లక్ష్యంగా, స్థానిక లచ్చన్న విగ్రహానికి పలువురు బిసి నాయకులు పవిత్ర నదీ జలాలతో పాలాభిషేకం చేసి, శుద్ధి చేయడం ద్వారా ప్రాయశ్చిత్త కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విబి భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు బాంధవుడు, పేదల పెన్నిధి, బడుగుల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ సందర్భంగా, నూజివీడులో చోటు చేసుకున్న దురదృష్టకర సంఘటనలు విచారకరమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బిసి నాయకులు, కార్యకర్తలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేంద్రగౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డికె రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కేశవ కుమార్, యువజన సంఘం అధ్యక్షులు మనోజన్‌కు మార్, నగర బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు భరత్, బిసి సంఘ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొని పాలాభిషేకం చేసి, గౌతు లచ్చన్నకు ఘనంగా నివాళులు అర్పించారు.

గౌతు లచ్చన్నకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

దూదేకుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

- ముఖ్య అతిథులుగా విచ్చేసిన చమన్‌సాబ్ సతీమణి రమీజా, డాక్టర్ అక్బర్‌సాబ్

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

దూదేకుల సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఆదివారం అనంతపురం చమన్‌సాబ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పి చైర్మన్ చమన్‌సాబ్ సతీమణి రమీజా, ప్రముఖ కంటి వైద్య నిపుణులు అక్బర్ సాబ్ హాజరయ్యారు. నూర్ బాషా సంఘం బలోపేతంలో ప్రతి ఒక్కరూ క్రియాశీలక పాత్ర పోషించాలని, మీకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తా మని ముఖ్య అతిథులు రమీజా పేర్కొన్నారు. కార్యక్రమంలో దూదేకుల సంఘం అధ్యక్షులు కాశిం, ప్రధాన కార్యదర్శి మహబూబ్ సాహెబ్, కోశాది. కారి కె.కాశీం, పామిడి మాజీ మున్సిపల్ చైర్మన్ గౌసీరా, దస్తగిరి, నేతాజీ కాన్వెంట్ శర్మస్వలి, వజ్రకరూరు దస్తగిరి, వర్కింగ్‌ప్రెసిడెంట్ చాంద్‌బాషా, యూత్ ప్రెసిడెంట్ కుళ్లాయి బాబు సాధికార కమిటీ అధ్యక్షులు డి.అల్లిపీర, ఎం.రఫీ, డాక్టర్ బ్రహ్మం మహిళా అధ్యక్షులు వన్నూర్‌బి, బాబూ సాబ్, కె.మసూద్, సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు కెప్టెన్ శేకన్న, పామిడి తాడిపత్రి గుత్తి పట్టణాల సంఘ సభ్యులు, దూదేకుల ఉద్యోగ సంఘాల నాయకులు, అధ్యక్షులు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

దూదేకుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రభుత్వ లాంఛనాలతో ఎస్ఐ నాగవీరయ్య అంత్యక్రియలు

- ప్రగాఢసానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పి జగదీష్

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

అనారోగ్యంతో మృతి చెందిన తాడిపత్రి అర్బన్ ఎస్ఐ నాగవీరయ్యకు ఆదివారం ప్రభుత్వ లాంఛనాలతో తాడిపత్రి శివాలయం సమీపంలోని స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. 1985లో పోలీసు శాఖలో చేరిన నాగవీరయ్య కానిస్టేబుల్ నుండి ఎస్ఐ వరకు కర్నూల్ జిల్లాలో పనిచేశారు. ఎస్ఐగా పదోన్నతి పొందాక అనంతపురం జిల్లాలోని యాడికి, తాడిపత్రిలో పనిచేశారు. గత కొన్ని రోజులుగా ఎస్ఐ నాగవీరయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు. అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. ప్రభుత్వ లాంచనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఎస్ఐ నాగవీరయ్య మృతి పట్ల జిల్లా ఎస్పి జగదీష్ ప్రగాఢసానుభూతి వ్యక్తం చేశారు. అంత్యక్రియల కార్యక్రమంలో తాడిపత్రి రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి, ఎస్ఐ ధరణిబాబు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, శివారెడ్డి, ఆనంద్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు సూర్యకుమార్, మృతుని కుటుంబసభ్యులు, బంధువులు, తాడిపత్రి అర్బన్ పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న పోలీసు అధికారులు

గాల్లో రౌండ్లు పేలుస్తున్న దృశ్యం

పురాతన నాణేల సేకరణకు విశిష్ట అవార్డు

వివిధ నాణేలను సేకరించిన కానిస్టేబుల్ విష్ణుభగవాన్



విష్ణుభగవాన్‌కు వచ్చిన అవార్డు

యాడికి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

యాడికి పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న విష్ణుభగవాన్‌కు ఆదివారం పురాతన నాణేల సేకరణకు విశిష్ట అవార్డును ప్రదానం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. పురాతన నాణేల సేకరణలో విష్ణుభగవాన్ విశేషమైన ప్రతిభ కనబరిచారు. సేకరించిన పురాతన నాణేలను పరిశీలించిన పరిశీలక బృందం ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో చోటు కల్పించినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 31వతేదీన గుజరాత్ రాష్ట్రంలో ఈ అవార్డును కానిస్టేబుల్ విష్ణుభగవాన్‌కు ప్రదానం చేయనున్నట్లు పోలీసు సిబ్బంది పేర్కొన్నారు. ఈ అవార్డు రావడం పట్ల పోలీసులు, నాయకులు, ప్రజాప్రతినిధులు విష్ణుభగవాన్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

జె.సి ఆధ్వర్యంలో డిసెంబర్ 31 వేడుకలు

- వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జె.సి

స్టెప్పులు వేస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో డిసెంబర్ 31న చుక్కలూరు రోడ్డులోని జాయ్ పార్కులో మహిళలకు మాత్రమే వేడుకలను నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లను జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో ఆడుకోవడానికి వచ్చిన చిన్నారులతో జె.సి స్టెప్పులు వేశారు. వేడుకల్లో పాల్గొనే మహిళలు తినడానికి ఫుడ్‌స్టాళ్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు జె.సి తెలిపారు.

తూతూ మంత్రంగా ఎఫ్‌సి గోడౌన్ తనిఖీలు

- తప్పు జరిగినట్లు ఆధారాలు ఉన్నా చర్యలు తీసుకునేందుకు మీనవేషాలు - అధికారులు తమ అధికారి చేసిన తప్పును వెనుకేసుకొస్తున్నారు - అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేసిన జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి

రేషన్ గోడౌన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

తాడిపత్రి కేంద్రంలోని రేషన్ గోడౌన్‌లో జరుగుతున్న అవకతవకలపై జనసేన పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి వరుసగా ఆందోళనలకు దిగిన విషయం తెలిసిందే. రేషన్ గోడౌన్ ఇన్‌చార్జ్ శంకరయ్యపై 24 గంటల్లోపు చర్యలు తీసుకోకపోతే మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించడంతో జిల్లా అధికారులు శనివారం గోడౌన్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అవకత వకలు వున్నాయని గుర్తించిన ప్పటికి తమ అధికారిని వెనుకేసుకొస్తున్నారని అధికారుల తీరుపై కదిరి శ్రీకాంత్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. సాక్షాదారులతో ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులు మీనవేషాలు లెక్కిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ తలపెట్టిన ఆందోళన కార్యక్రమం ద్వారా రేషన్‌కార్డు లబ్దిదారులకు న్యాయం జరుగుతుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కదిరి శ్రీకాంత్‌రెడ్డి

శివాలయంలో మాసశివరాత్రి పూజలు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మాసశివరాత్రి పూజలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో పాటు వెండి ముఖ కవచంతో ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం ప్రదోష కాలంలో స్వామివారికి అర్చకులు గిరిశర్మ దశవిధ మంగళహారతులతో స్వామి వారికి పూజలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, చందు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి హారతి ఇస్తున్న దృశ్యం